సాక్షి వైఎస్ఆర్ జిల్లా



నిప్పుల కుంపటి...
జిల్లాలో ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సూర్యుడు నిప్పులు కక్కుతున్నారు. దీంతో వృద్ధులు, పిల్లలు విలవిలలాడిపోతున్నారు. -8లో



వైఎస్సార్‌సీపీలోకి చేరికలు
వైఎస్సార్‌సీపీలోకి వలసలు వెల్లువెత్తాయి. జిల్లాలో పలు చోట్ల టీడీపీ నుంచి చేరికలు జరిగాయి. వైఎస్సార్ సీపీ నేతలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. -8లో

గరిష్టం/కనిష్టం
44.8/32.8

వాతావరణం
జిల్లాలో గురువారం 32.8 - 44.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.4 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

‘ములాఖత్’ వేళల్లో మార్పు

కడప అర్బన్: రాష్ట్ర జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయం అధికారులు సవరించిన ఉత్తర్వుల మేరకు ఎండతీవ్రత, తీవ్ర వడగాల్పులు, పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా ఖైదీల ములాఖత్ వేళల్లో మార్పు తీసుకొచ్చినట్లు కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఐ.ఎన్.హెచ్ ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప కేంద్రకారాగారంలోని ఖైదీలకోసం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ‘ములాఖత్’ (ఇంటర్వ్యూ)లో కలవొచ్చని..జూన్ 15 వరకు ఈ మార్పులు కొనసాగుతాయని వివరించారు.

6న జిల్లాస్థాయి క్రికెట్ ఎంపికలు

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ క్రికెట్ మైదానంలోని నెట్స్ కేంద్రంలో ఈనెల 6వ తేదీ ఉదయం జిల్లాస్థాయి అండర్-23, అండర్-19 పురుషుల విభాగం క్రికెట్ ఎంపికలు నిర్వహించనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ట్ (సీఏవైడీ) కార్యదర్శి అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు. అండర్-23 ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 2001 సెప్టెంబర్ 1 తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. అండర్-19 విభాగం ఎంపికలకు 2005 సెప్టెంబర్ 1 తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్, బర్త్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, స్టడీ సర్టిఫికెట్, పదోతరగతి మార్కులిస్టు, పాన్‌కార్డు, ఒరిజినల్‌తో పాటు ఒకసెట్ జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని సూచించారు.

బీఈడీ, ఎంఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల




వైవీయూ బీఈడీ, ఎంఈడీ ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్, సీఈ తదితరులు

వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయం బీఈడీ, ఎంఈడీ 3వ సెమిస్టర్ల పరీక్షా ఫలితాలను వైవీయూ వీసీ చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వై.పి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. ఈశ్వర్ రెడ్డితో కలిసి తన ఛాంబర్ లో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగిన బీఈడీ 3వ సెమిస్టర్ పరీక్షలకు 2,485 విద్యార్థులకు గాను 2,322 మంది హాజరయ్యారని, అందులో 1,964 (84.58 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలకు 64 మంది పరీక్షలు రాయిగా 55 (85.94 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డా.గంగయ్య, సీడీసీ డీన్ ఆచార్య రఘుబాబు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్: నిరుద్యోగ యువత ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కోసం పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. గతంలోలాగా క్యూ లైన్‌లో నిలబడకుండా నూతన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉత్తీర్ణులలైన అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంట్ పోర్టల్‌లో ఫోన్ నెంబరు, ఆధార్‌కార్డు, మెయిల్ ఐడీ ద్వారా లాగిన్ అయి పూర్తి వివరాలను తమ ఇంటినుంచే మొబైల్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులకు వారి మెయిల్ ద్వారా జాబ్‌మేళా వివరాలు, ఉద్యోగ అవకాశాలు తెలుసుకోవచ్చన్నారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి టెన్త్, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్ ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

బందోబస్తుపై దిశానిర్దేశం



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్

బద్వేలు అర్బన్ : పక్కా ప్రణాళికతో ఎన్నికల బందోబస్తు నిర్వహించాలని ఎస్పీ సిద్దార్థ కౌశల్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని సమావేశ హాలులో గురువారం నియోజకవర్గ పరిధిలోని సీఐలు, ఎస్‌ఐలతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రబుల్‌మాంగర్లు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.

బాబు ఏడిపింఛెన్



- పింఛన్ కోసం బ్యాంకుల వద్ద అవ్వాతాతల పడిగాపులు
- రెండు నెలల పాటు వలంటీర్లను విధులకు దూరంగా ఉంచిన ఫలితం
- చంద్రబాబు పాలనలో పింఛన్ల కష్టాలను గుర్తు తెచ్చుకున్న వైనం



కడప నగరం ఎన్జీఓ కాలనీలో గల ఒక బ్యాంకు ముందు కూర్చున్న ఈ వృద్ధురాలి పేరు మరియమ్మ. స్థానిక చిన్నచౌక్‌లో నివసిస్తోంది. బ్యాంకు తలుపులు ఎప్పుడు తెరుస్తారా అని ఉదయం 9 గంటలకే వచ్చి కూర్చుంది. అవ్వా..ఇంత తొందరగా ఎందు కొచ్చావు..? అని అటుగా వచ్చిన ఒక వ్యక్తి అడిగాడు. పింఛన్ కోసం వచ్చాను నాయనా...ఇంతకు ముందు వలంటీర్‌లు ఇంటి కాడికే వచ్చి లెక్క ఇచ్చేవాళ్లు. ఇప్పుడేమో..మా లెక్క బ్యాంకులో వేశారంట. మళ్లా ఎండపెడతాదని ముందుగానే వచ్చాను. చంద్రబాబు ఉన్నప్పుడు కూడా పింఛన్ లెక్క కోసం చాల కట్టపడ్డాం. ఇప్పుడు కూడా ఆ బాబే అడ్డుపడ్డారని తెలిసిందని నిట్టూర్చింది.



పెన్షన్ కోసం తన మేనత్తను బ్యాంకు వద్దకు మోసుకుని వస్తున్న మేనల్లుడు

ఈ చిత్రంలో మేనల్లుడు అయిన రామారావు మోసుకుని వస్తున్న వృద్ధురాలి పేరు పెండ్లిమర్రి లక్షుమ్మ. వయోభారంతో కాళ్లు చచ్చుబడిపోయి మంచానికే పరిమితమైంది. ఈ పరిస్థితుల్లో పెన్షన్ పొందేందుకు గత నెల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వృద్ధురాలు వాపోయింది. మాలాంటోళ్లను ఇబ్బంది పెట్టడం మంచిదా అని ప్రశ్నించింది.

కడప రూరల్: జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ గురువారం రెండవ రోజుకు చేరింది. 2,67,492 పింఛన్లకు గాను రూ.79.10 కోట్లు అందజేయాలి. మొత్తం పింఛన్లలో 1,87,103 పింఛన్లు బ్యాంకుల ఖాతాల ద్వారా అందజేస్తారు. మిగిలిన 80,389 పింఛన్లు సచివాలయాల ద్వారా అందించడానికి చర్యలు చేపట్టారు. మొదటి రోజు బ్యాంకులకు సెలవు కావడంతో అధిక శాతం మంది పింఛన్ల సొమ్మును పొందలేకపోయారు.

బ్యాంకుల వద్దకు పరుగులు...
వలంటీర్లు లేకపోవడంతో అవ్వాతాతలకు ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వం పింఛన్ సొమ్మును బ్యాంకుల ఖాతాలకు జమ చేసినప్పటికీ.. పండుటాకులు దూర ప్రాంతాల నుంచి బ్యాంకుల వద్దకు రావడానికి అనేక ఇబ్బందులు పడ్డారు. కొన్ని గ్రామీణ ప్రాంతాల నుంచి బ్యాంకులకు 10-15 కిలో మీటర్లు దూరం వెళ్లాలి. ఏ ఆటోలో వెళ్లినా తోడుకు ఎవరో ఒకరిని తీసుకెళ్లాలి. రానుపోను చార్జీలకే వందలు పెట్టాల్సి వచ్చిందని వృద్ధులు వాపోయారు. పైగా ఈ ఎండల్లో తిరగొద్దని వైద్యులు సూచిస్తున్నారు. పింఛన్ల కోసం మండుటెండల్లో వృద్ధులు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.



జమ్మలమడుగు మినీ బ్యాంకు వద్ద పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులు

రెండు నెలలకే ఇలా.. కేవలం రెండు నెలల పాటు పింఛన్ల పంపిణీకి వలంటీర్‌లను విధుల నుంచి దూరంగా ఉంచారు. ఆ ప్రభావం పింఛన్లపై భారీగా పడింది. వలంటీర్‌లు ఉన్నప్పుడు ఎప్పుడు ఏమి జరిగేది. పింఛన్ల సొమ్ము ఎప్పుడిచ్చేది. అన్ని వివరాలు లబ్ధిదారులకు, స్థానికులకు తెలిసేది. వలంటీర్‌లు లేకపోవడంతో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. వలంటీర్‌లు ఉండి ఉంటే మొదటి రోజే పింఛన్ల పంపిణీ 94 శాతం పైగా నమోదు అయ్యేది. ప్రస్తుత పింఛన్ పంపిణీ విధానంఅవ్వాతాతలకు నాటి చంద్రబాబు పాలనలో కష్టాలను గుర్తుకు తెచ్చింది.

బ్యాంకుల వద్ద పడిగాపులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతీనెల 1వ తారీఖు ఇంటి వద్దకే వలంటీర్ వ్యవస్థ ద్వారా ఫించన్లు పంపిణీ చేస్తుండేవారు. టీడీపీ పార్టీ నాయకులు ఫించన్లు పంపిణీ చేస్తున్న వలంటీర్లపై ఈసీకి ఫిర్యాదు చేశారు. రెండు నెలల నుంచి పింఛన్ల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత నెలకంటే ఈ నెల ఎండవేడి తీవ్రత తట్టుకోలేక బ్యాంకుల వద్ద పడిగాపులు కాయలేక సస్తాన్నాం. - షేక్ మాబున్ని ఫించన్ లబ్ధిదారురాలు పులివెందుల

డబ్బులు జమకాక ఇబ్బందులు



పింఛన్ డబ్బు కోసం గురువారం రాజుపాలెం బ్యాంకుకు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాక, మీ బ్యాంకు అకౌంట్‌లో పింఛన్ డబ్బు జమ కాలేదని అధికారులు తెలిపారు. చేసేదేమి లేక తిరిగి ఇంటికి వచ్చాను. గతంలో తెల్లవారక ముందే వలంటీర్లు పింఛన్ డబ్బు ఇంటి వద్దకు తీసుకొచ్చి ఇచ్చేవారు. రెండు నెలలుగా పింఛన్ తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. పింఛన్ ఇంటికి తీసుకొచ్చి ఇస్తే బాగుంటుంది. - చెన్నయ్య, గాదెగూడూరు, రాజుపాలెం



ఈ చిత్రంలో భార్య సాయంతో పెన్షన్ తీసుకునేందుకు మడకలవారిపల్లె యూనియన్ బ్యాంకుకు వచ్చిన ఈ వ్యక్తి పేరు ఎన్.పెంచలయ్య. పట్టణంలోని ఆరోగ్యపురంలో నివాసం. కొన్నేళ్లుగా పక్షవాతంతో కాలు చచ్చుపడిపోయి ఇంటి వద్దనే వలంటీర్ సాయంతో పెన్షన్ పొందుతుండేవాడు. చంద్రబాబు పుణ్యమా అని వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ నిలిపివేయడంతో బ్యాంకు వద్దకు వచ్చి పెన్షన్ తీసుకునేందుకు చాలా కష్టమవుతుందని, మాలాంటి వారిని ఇబ్బంది పెట్టడం మంచిది కాదని మండిపడుతున్నాడు.

ఎక్కడికి వెళ్లాలో తెలియదు



ప్రతి నెల 1వ తేదీన వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తుండేవారు. ఇప్పుడు సచివాలయానికి వెళితే బ్యాంకు అకౌంట్‌లో పడుతుందని చెప్పారు. ఆశగా బ్యాంకు వద్దకు వెళితే బ్యాంకులో కూడా జమ కాలేదని చెప్పారు. అంతదూరం ఎండపొద్దున తిరగాలంటే ఇబ్బందిగా ఉంది. పెన్షన్ కోసం ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదు. మాలాంటి ముసలోళ్లను ఇబ్బందులు పెడితే చంద్రబాబుకు ఏమి వస్తుంది. - సుబ్బమ్మ, మడకలవారిపల్లె

మా ఉసురు తగులుతుంది



ఈ వయస్సులో ఇంటి నుంచి బయటికి రావాలంటేనే ఎండలంతో భయంగా ఉంది. గతంలో జగను పుణ్యమా అని వలంటీర్ ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చినప్పుడు బాగుండేది. ఉదయం 9 గంటలకు వస్తే 12 గంటలకు పెన్షన్ తీసుకున్నా. చంద్రబాబుకు మాలాంటి ముసలోళ్లపైన పగ ఎందుకో. మా ఉసురు ఊరికే పోదు. -లక్షుమ్మ, చింతపుత్తాయపల్లె

టీడీపీది నీచ రాజకీయం

కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్

మైదుకూరు : రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ నీచమైన రాజకీయం చేస్తోందని కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్ ఆరోపించారు. గురువారం ఆయన మైదుకూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కూడా చంద్రబాబే నడిపిస్తున్నారని ఈసందర్భంగా హఫీజ్ ఖాన్ ఆరోపించారు. ఒక వైపు బీజేపీ ఓటు బ్యాంకు కావాలనుకుంటూనే మరో వైపు కాంగ్రెస్ పార్టీ ద్వారా ముస్లింల ఓట్లను చీల్చే కుట్రచేస్తున్నాడని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని ముస్లింలంతా గ్రహించి చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బాబు మోసపూరిత మాటలనూ ముస్లింలు నమ్మవద్దని పిలుపునిచ్చారు.

నాలుగు శాతం రిజర్వేషన్‌ను కాపాడుకోవాలంటే..
ముస్లిం యువతకు భవిష్యత్తును ఇచ్చే నాలుగు శాతం రిజర్వేషన్‌ను కాపాడుకోవాలంటే ముస్లింలంతా వైఎస్సార్‌సీపీకి ఓటేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే అబ్దుద్ హఫీజ్ ఖాన్ కోరారు. ఎన్‌ఆర్‌సీని రాష్ట్రంలో లేకుండా చూడాలన్నా, ఎన్‌ఆర్‌సీకి వ్యతిరేకంగా అసెంబ్లీలో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన తీర్మానాన్ని కాపాడుకోవాలన్నా, యూనిఫాం సివిల్ కోడ్‌ను ఎదుర్కోవాలన్నా జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మైనారిటీలకు చంద్రబాబు రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్‌రెడ్డి రూ.21వేల కోట్లతో విద్య, వైద్యం, గృహ వసతిని కల్పిస్తూ, మహిళా సాధికారతతో మైనారిటీలకు ఎంతో మేలు చేశారని వివరించారు. వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, అన్నలూరు సర్పంచ్ ఎం.శ్రీనివాసులరెడ్డి, ఖాసీం, అజంతుల్లా, బాగ్ బాషా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్

మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

- గండికోట నిర్వాసితులకు నెలరోజుల్లోపు అదనపు పరిహారం చెల్లింపు
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కొండాపురం: గండికోట ప్రాజెక్టు ముంపు బాధిత తొలి విడత గ్రామాలకు ఎన్నికలు తర్వాత ఒక నెల రోజుల్లోపు అదనంగా చెప్పిన పరిహారం రూ.3.25 లక్షలు అందజేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చౌటిపల్లె, గండ్లూరు, కొండాపురం, పెంజి అనంతపురం, ఏటూరు, తాళ్లప్రొద్దుటూరు, దత్తాపురం, కె.సుగుమంచిపల్లె ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సుధీ ర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పి.రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్‌తో కలిసి రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పరిహారం పూర్తిస్థాయిలో ఎన్నికల తర్వాత అందుతుందని ఎవరు అధైర్యపడవద్దని ఆయన నిర్వాసితులకు భరోసా కల్పించారు. చౌటిపల్లె, గండ్లరు, కొండాపురం పునరావాసకేంద్రాలల్లో తాగునీటి సమస్యకు సీపీడబ్ల్యూస్కీం కింద శాశ్వత పరిష్కారం చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. రెండేళ్లు కరోనా నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల సమయంలో ఏ హామీలు జగనన్న చెప్పారో అన్ని హామీలను అమలు చేసి చూపించారన్నారు. అదే చంద్రబాబు 2014లో ఎన్నికల ముందు బీజేపీ, జనసేన , టీడీపీ కలసి పోటీ చేసి.. రైతులకు రుణమాఫీ ,డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి ఏ ఒక్క హామి అమలు చేయలేక పోయారన్నారు. ఇద్దరి మధ్య వ్యత్యాసం గమనించి ఓటు వేయాలన్నారు. షర్మిళమ్మ చంద్రబాబు కుట్రలో భాగమై తమపై విమర్శలు చేస్తున్నారని.. దీనిని ఆమె విజ్ఞతకే వదిలేస్తామన్నారు. తప్పొప్పులు అన్ని ఆమెకు తెలుసన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెట్టి గద్దెనెక్కాలని చూస్తున్న చంద్రబాబు నాయుడుని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గండికోట నిర్వాసితులకు డీకేటీ పట్టాలు ఇప్పిస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ గుర్తుతో గెలిచిన ఆదినారాయణరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలల్లో వివేకానందరెడ్డికి ఓటు వేయలేదన్నారు. వైఎస్ కుటుంబం ఆదరణతో రాజకీయంగా ఎదిగి ఇప్పుడేమో ఆ కుటుంబాన్ని విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. దేవగుడి కుటుంబం ఆర్థికంగా ఎదుగుదల కోసం ఎన్ని పార్టీలైనా మారుతారు అలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హామీలు చూసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఆయా ముంపు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్ షో లో మాట్లాడుతున్నా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

బాబు గారి మాటలకు అర్థాలే వేరులే!

- మొన్న రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తామన్న చంద్రబాబు
- నేడు రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని ప్రకటన
- నెల రోజుల క్రితం మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తామంటూ హామీ
- పూటకో హామీ.. అవసరానికో అబద్ధం.. ఇదే చంద్రబాబు సిద్ధాంతం

సాక్షి ప్రతినిధి, కడప: ‘వినేవాడు లోకువైతే, చెప్పేవాడు చంద్రబాబు’అనే నానుడిని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు టీడీపీ అధినేత. మొన్న రాజంపేట పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తామని ప్రకటించారు. నెల రోజుల క్రితం మదనపల్లె పర్యటనలో ఇక్కడి ప్రజల కోరిక మేరకు అన్ని హంగులున్న మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం రాయచోటి పర్యటనలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కొనసాగిస్తామని ఎట్టి పరిస్థితుల్లో మార్చమని స్పష్టం చేశారు. పూటకో హామీ.. అవసరానికో అబద్ధం చెప్పడమే సిద్ధాంతంగా చంద్రబాబు పెట్టుకున్నారు. ఆయన ప్రసంగాలే అందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి.

- అధికారం కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఎలాంటి అడ్డదారైనా తొక్కుతారనే అభిప్రాయం ఉంది. ఈ అభిప్రాయాన్ని నిజం చేసి చూపించారు చంద్రబాబు. అధికారంలోకి రాగానే అన్నమయ్య జిల్లాలోనే మూడు నియోజకవర్గాలను జిల్లా కేంద్రంగా కొనసాగించనున్నటుల్ హామీ ఇచ్చారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని తెలిపారు. ఏప్రిల్ 25న రాజంపేటలో పర్యటించిన సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చారు. మార్చి 27న మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేస్తామని అక్కడ హామీ ఇచ్చారు. చంద్రబాబు వైఖరిలో తాత్కాలికంగా లబ్ధి పొందాలనే ఉద్దేశం మినహా, హామీల్లో చిత్తశుద్ధి లేదని ఇట్టే అర్థం అవుతోందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

బీజేపీతో పొత్తు పెట్టుకుంటూనే...
తెలుగుదేశం పార్టీ బీజేపీ, జనసేన పార్టీలతో ఎన్నికల పొత్తు పెట్టుకొని ఎన్నికల బరిలో దిగింది. కలివిడిగా సంసారం చేస్తున్న ఆ పార్టీ అధినేత ఎదుటి పార్టీ కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లుగా చెప్పుకురావడం మరోవింత.‘ గురివింద గింజ తన కింద ఉన్న నలుపు ఎరుగనట్లు’ ప్రత్యక్షంగా బీజేపీతో ఎన్నికల పొత్తు పెట్టుకొని వైఎస్సార్‌సీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని, బిల్లులు పాస్ అయ్యేందుకు సహకరిస్తున్నారని ఆరోపించడంపై నవ్విపోతున్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రయోజనాల రీత్యా కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటులో విడతల వారీగా మద్దతు ఇస్తామని బాహాటంగా ప్రకటించారు. బహిరంగంగా ఎన్నికల పొత్తు పెట్టుకున్న విషయాన్ని మరుగు పరుస్తూ ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టేందుకు కూడా చంద్రబాబు వెనుకాడడం లేదని స్పష్టమవుతోంది.

కడపలో ప్రజాదరణ లేకపోవడంతో...
రాయచోటి సభ ముగించుకొని నిర్ణీత సమయానికే కడప చేరుకున్న చంద్రబాబు వెంటనే రోడ్ షోకు బయలుదేరలేదు. ఆశించిన మేరకు జనసమీకరణ లేదని తెలుసుకొని సుమారు ఒకటిన్నర గంట కడప ఎయిర్‌పోర్టులో ఉండిపోయారు. ఆలస్యం కావడానికి కారణాలు ఆరాతీస్తే అసలు విషయం మరుగుపర్చి జిల్లా నాయకులతో మంతనాలు చేస్తున్నట్లు కలరింగ్ ఇచ్చుకోవడం విశేషం. చంద్రబాబు జిల్లా కేంద్రమైన కడపలో చేపట్టిన రోడ్‌షో సమయానికి ఎండవేడిమి లేకపోయినా ఆశించిన ప్రజాస్పందన కన్పించలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మిట్ట మధ్యాహ్నం కార్యక్రమం నిర్వహించినా జనం వేలాదిగా బారులు తీరుతున్నారు. పైగా కాలు కదపకుండా ఉండిపోతున్నారు, చంద్రబాబు అనేక హామీలు గుప్పించినా ప్రజలనుంచి ఆశించిన మద్దతు లభించలేదని టీడీపీ సీనియర్ నాయకుడొకరు వెల్లడించడం గమనార్హం.



అబద్ధాలు చెప్పడంలో ఆరితేరిన వైనం..

తన తప్పులను ఎదుటి వారికి అంటగట్టడంలో చంద్రబాబుకు మించినోళ్లు లేరని రాజకీయ పరిశీలకులు చెబుతుంటారు. అచ్చం అలాగే కడప గడపలో చంద్రబాబు చెప్పుకొచ్చారు. తన హయాంలో కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, యూజర్స్ చార్జీలు పెంచలేదని ప్రకటించుకున్నారు. అలాగే ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏమి చేశారో ప్రజలకు చెప్పలేకున్నారని పేర్కొనడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వాస్తవానికి సిద్ధం సభల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి సమావేశంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరిస్తున్నారు. తన హయాంలో మేలు జరిగి ఉంటేనే ఓట్లు వేయమని అభ్యర్థిస్తున్నారు. అలాంటి దమ్ము, ధైర్యం లేకపోగా పచ్చి అబద్ధాలు వల్లించడమే ధ్యేయంగా చంద్రబాబు ప్రసంగం సాగిందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

వల్లూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలోని శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవ వాల్ పోస్టర్లను పుష్పగిరి కొండ పైన గల శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆవిష్కరించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఈవో శ్రీనివాసులు, ఆలయ ప్రధాన అర్చకుల అఖిల్ దీక్షితులు ఆధ్వర్యంలోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 14 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా 10వ తేదీన అక్ష తృతీయ, 11న కళ్యాణోత్సవాలు, 12న రథోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అర్చకులు సుమంత్ దీక్షితులు, కమిటీ ప్రతినిధి సుబ్బారెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కడప మీదుగా ప్రత్యేక రైలు

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్-తిరుపతి (07489)ల మధ్య కడప మీదుగా వన్‌వే స్పెషల్ రైలును ఈనెల 11న నడపనున్నారని కడప రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈనెల 11వ తేది రాత్రి 10.05 గంటలకు ఈ రైలు సికింద్రాబాదులో బయలుదేరి కాచిగూడ, జడ్చర్ల, మహబూబ్‌నగర్, మంత్రాలయంరోడ్డు, గుంతకల్లు, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట మీదుగామరుసటిరోజు ఉదయం 9 గంటలకు తిరుపతికి చేరుతుందన్నారు. ఈ రైలు (07490) తిరుగు ప్రయాణంలో ఈనెల 13వ తేది రాత్రి 7.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా మరుసటిరోజు ఉదయం 9.00 గంటలకు సికింద్రాబాద్ చేరుతుందని వివరించారు.

క్లుప్తంగా

గుర్తుతెలియని బాలిక మృతదేహం లభ్యం

వల్లూరు : మండల పరిధిలోని గోటూరు చెరువులో గురువారం ఐదేళ్ల వయస్సుగల బాలిక మృతదేహంగురువారం లభ్యమైంది. చెరువులో గుర్తుతెలియని మృతదేహం వుండడాన్ని గుర్తించిన పశువుల కాపరులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బాలిక రెండు మూడు రోజుల క్రితం మృతి చెంది వుండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ వెంకట రమణ తెలిపారు.

వడ దెబ్బతో కూలి మృతి



మృతి చెందిన మైలా ఏసన్న

దువ్వూరు : మండలంలోని నేలటూరు గ్రామానికి చెందిన కూలీ మైలా ఏసన్న (53) గురువారం వడ దెబ్బ తగిలి మృతి చెందాడు. ప్రొద్దుటూరులోని ఓ ఆయిల్ మిల్లులో ఏసన్న రోజు కూలీ పనికి వెళ్లి జీవనం సాగించేవాడు. అదే క్రమంలో గురువారం ప్రొద్దుటూరుకు వెళ్లాడు. మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో ఎండ తీవ్రంగా ఎండటంతో వడదెబ్బకు గురై స్పృహ కోల్పోయాడు. వెంటనే తోటి కూలీలు ఆయనను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

ఉప్పరపల్లిలో తెలుగు తమ్ముళ్ల ఘర్షణ

సిద్దవటం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో టీడీపీ పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరి పరస్పరం దాడులకు పాల్పడినట్లు సమాచారం, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ మామిళ్ల పిచ్చయ్య, పుత్తా బాబుకు మధ్య వాగ్వాదం ఈ ఘర్షణకు దారితీసింది. ఈ సంఘటనలో మామిళ్ల పిచ్చయ్యపై దాడి జరగగా, పిచ్చయ్య సతీమణి పుత్తా బాబుకు చెందిన కారు అద్దాలను ధ్వంసం చేసినట్లు తెలిసింది. ఈ విషయమై సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్నను వివరణ కోరగా ఒకరినొకరు గొడవ పడ్డారని, ఫిర్యాదు అందింతే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

మద్యం దుకాణాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు



తనిఖీ చేస్తున్న గోపాల్

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ప్రభుత్వ మద్యం దుకాణంలోని సిబ్బంది అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోపాల్ పేర్కొన్నారు. గురు నగరంలోని పలు ప్రభుత్వ మద్యం దుకాణాలను వారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మద్యం అధిక ధరలకు అమ్మినా, పరిమితికి మించి బాటిళ్లు అందించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణానికి వచ్చే ప్రజలతో సిబ్బంది దురుసుగా ప్రవర్తించరాదన్నారు. (బార్లపై నిఘా ఉంచామన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికతో టీడీపీకి షాక్



కొండాపురం : పార్టీలో చేరిన వారితో ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఖాజీపేట : టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



ప్రొద్దుటూరు : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



వేంపల్లె : వైఎస్సార్సీపీలోకి చేరిన టీడీపీ నాయకులు



వేంపల్లె : వైఎస్సార్సీపీలోకి చేరిన ఆప్ పార్టీ నాయకులు



టీ కొత్తపల్లెలో టీడీపీ ముఖ్య నేత లేబాక చంద్ర శేఖర్ రెడ్డి, వారి అనుచరులకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

ఖాజీపేట : మండలంలోని నాగసానిపల్లె మాజీ సర్పంచి మూడె శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ పెరుగు వీరయ్య ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగసానిపల్లె పంచాయితీలో వైఎస్సార్‌సీపీకి పట్టు లభించిందన్నారు. పార్టీలో చేరిన వారిలో పెరుగు శ్రీకాంత్, పెరుగు కొండయ్య, పెరుగు యల్లయ్య, బయనబోయిన సుబ్బయ్య, పోలం హరి, బయన బోయిన బాలరాజు, జట్టి వెంకటరమణ, పీట్ల అయ్యవారు, బయన బోయిన అయ్యవారుతోపాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అబూబకర్ సిద్దిక్, గంగాధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, నక్కా సుధాకర్, నాగేశ్వర్‌రెడ్డి ర్‌రెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ, ఆప్ పార్టీ నాయకులు

వేంపల్లె : స్థానిక కాలేజీ రోడ్డులోని టీడీపీ, ఆప్ పార్టీకి చెందిన నాయకులు, 50 కుటుంబాలు గురువారం వైఎస్సార్సీపీలోకి చేరాయి. శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మెన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో ఇస్మాయిల్, రఫీ, బాబావలి, టోపీవల్లి, ఖాదర్‌వలి, చాను, సద్దాం, హుస్సేన్‌బాషా, మాబాషా, మహేశ్, అల్తాఫ్‌బాషా, రహీం, అజమతుల్లా, రజియా, రియాజ్, అబ్దుల్, ఆయేషా, రజియా, నూర్జహాన్, అలాగే ఆప్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్‌వలి, తుషార్ నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రుద్రభాస్కర్‌రెడ్డి, బాబాషరీఫ్, రహమతుల్లాఖాన్, చాను, బాబాషరీఫ్, కేకే, రవికుమార్, మునీర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



కడపలో టీడీపీ నేత నిస్సార్ అహ్మద్‌కు కండువా కప్పుతున్న ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, అంజద్‌బాషా

ప్రొద్దుటూరులో వంద కుటుంబాలు

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పాతగుంట్ల మధు ఆధ్వర్యంలో వంద కుటుంబాలు గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జగనన్న సుపరిపాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు వైఎస్సార్‌సీపీలోకి వలస వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాతకోట మునివంశీధర్‌రెడ్డి, స్నూకర్ భాస్కర్, పాల్గొన్నారు.

కొండాపురంలో 30 కుటుంబాలు

కొండాపురం : మండల కేంద్రంలోని కొండాపురంలో కొండు బ్రదర్స్ ఆధ్వర్యంలో మనోహర్‌బాబు, వెంకటరమణ, సుబ్బారావు, ప్రసాద్‌లతోపాటు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, డాక్టర్ సుధీర్‌రెడ్డిల సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత రాజారెడ్డి, కొండు రామిరెడ్డి, కొండు వాసుదేవారెడ్డి, వినోద్‌కుమార్ రెడ్డి, చోటు రామంజనేయులురెడ్డి, సాయి, ఖాదర్, గఫుర్,ప్రవీణ్ యాదవ్, క్రిష్ణయ్య యాదవ్ నన్నే భాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి భారీగా చేరిక

వల్లూరు : వల్లూరు మండలంలో టీడీపీని వదలి భారీగా వైఎస్ఆర్‌సీపీలో చేరారు. మండలంలోని అంబవరం గ్రామానికి చెందిన గోర్ల వాసుదేవరెడ్డి, వలసమ్మగారి క్రిష్టారెడ్డి, వలసమ్మగారి వలసారెడ్డి, చెంచురెడ్డిగారి బాలఓబుల్‌రెడ్డి, గోర్ల తిమ్మారెడ్డి, చెంచురెడ్డిగారి శివారెడ్డి, గోర్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులతో కలిసి 40 కుటుంబాలు టీడీపీ నుండి వైఎస్ఆర్‌సీపీలో చేరాయి. గురువారం అంబవరంలో ఎమ్మెల్యే పీ.రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి వారికి వైఎస్ఆర్‌సీపీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఓబుల్ రెడ్డి, పార్టీ నేత మల్లికార్జునరెడ్డి, పాల్గొన్నారు.

తప్పెట్ల గ్రామ పంచాయతీలో

మండలంలోని తప్పెట్ల గ్రామ పంచాయతీలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ కీలక నే , మాజీ సాగు నీటి సంఘం అధ్యక్షుడులేబాక చంద్ర శేఖర్ రెడ్డి తన బంధువులు, అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు. టీ.కొత్తపల్లె గ్రామంలో గురువారం ఆయన లేబాక చిన్నరెడ్డి, గోపాల్‌రెడ్డి, రోషి రెడ్డి, వంశీ క్రిష్టారెడ్డి, వీరారెడ్డి, లేబాక చిన్న గోపాల్‌రెడ్డి, కుమార్‌రెడ్డి తదితర 20 కుటుంబాలతో కలిసి వైఎస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అబ్బిరెడ్డి వీరారెడ్డి, రఘునాథరెడ్డి, రవీంద్రారెడ్డి, ముంకుందా రెడ్డి, బాబు రెడ్డి, బాల మైసూరారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నేత వైఎస్సార్‌సీపీలో చేరిక

కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అమీర్‌బాబు సోదరుడు నిస్సార్ అహ్మద్, ఆయన అనుచరులు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక చిలకలబావి వద్ద కడప ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ కె.సురేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా సమక్షంలో ఆయన వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో మైనార్టీ నాయకులు జంషీద్, అఫ్జల్, వీఎస్.అఖిల్, సోహెల్ ,జమీర్, రాయుడు, ఇమ్రాన్, ఖాదర్, ఆజం ,మస్తాన్, షఫీ లు ఉన్నారు. యానాదయ్య, అజ్మతుల్లా, నజీర్ అహ్మద్, భరత్ రెడ్డి, మోదిన్ సాహెబ్, ఆగాజాన్‌పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ సభకు వెళ్లాడని..

- వైఎస్సార్‌సీపీ అభిమానిపై టీడీపీ రౌడీ మూకల దాడి..!
- తీవ్రంగా గాయపడిన యాపరాలపల్లె జాఫర్, ఆసుపత్రిలో చికిత్స
- బాధితుడిని పరామర్శించి, భరోసా కల్పించిన ఎమ్మెల్యే కుమారుడు నాగిరెడ్డి
- కారకులైన టీడీపీ వర్గీయులపై ఇప్పటికే వందకు పైగా కేసులు



టీడీపీ రౌడి మూకల చేతిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త జాఫర్

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సభకు హాజరయ్యాడనే కారణంతో వైఎస్సార్‌సీపీ అభిమాని యాపరాలపల్లె జాఫర్‌పై బుధవారం రాత్రి టీడీపీ రౌడీ మూకలు కత్తులు, రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని ఖాదర్‌పల్లెకు చెందిన యాపరాలపల్లె జాఫర్‌మంగళవారం మైదుకూరులో జరిగిన సీఎం జగన్ ఎన్నికల సభకు వెళ్లాడు. అనంతరం ఇంటికి వచ్చిన జాఫర్‌జగన్ సభ జరిగిన తీరుపై పలువురితో పొలుపంచుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఇదే గ్రామానికి చెందిన టీడీపీ వర్గీయులు పక్రుద్దీన్, లాల్‌బాషా, జాకీర్, నాగదస్తగిరెడ్డి, హబీబుల్లా, నాసిల్‌లు బుధవారం సాయంత్రం గ్రామంలోని ఓ టీ కొట్టు దుకాణం వద్ద జాఫర్‌పై దాడి చేశారు. సీఎం సభకు వెళతావా.. గ్రామంలో అందరూ టీడీపీకి ఓటేయాలని, ఇతర పార్టీల ఏజెంట్లను పోలింగ్ బూతుల్లో కూర్చోనీయమని, ఎవరైన ఎదిరిస్తే చంపేస్తామని మెడపై కత్తి పెట్టి బెదిరించి రాడ్లతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన జాఫర్‌ను కుటుంబీకులు గురువారం ఉదయం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. మైదుకూరు డీఎస్పీ వెంకటేశులు, రూరల్ సీఐ శ్రీనాథరెడ్డి, ఎస్ఐ కొండారెడ్డి బాధితుడిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధితుడికి అండగా ఎమ్మెల్యే కుమారుడు నాగిరెడ్డి..

టీడీపీ రౌడీ మూకల దాడికి గురైన జాఫర్‌కు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కుమారుడు నాగిరెడ్డి అండగా నిలిచాడు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని, భరోసా కల్పించారు. ఆయనతో పాటు ఎంపీపీ లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కిషోర్‌కుమార్ రెడ్డి, ప్రసాద్, రమణయ్య హాజరయ్యారు.

దాడికి పాల్పడిన వారిపై వందకు పైగా కేసులు..

ఖాదర్‌పల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై దాడికి పాల్పడిన టీడీపీ వర్గీయులైన లాల్‌బాషా, జాకీర్, పక్రుద్దీన్, నాగదస్తగిరిరెడ్డి, హబీబుల్లా, నాసిల్‌పై ఇప్పటికే ఎర్రచందనం తరలింపు, అక్రమ మద్యం తరలింపు, బంగారు దొంగతనాల కేసులు వందకు పైగా ఉన్నాయి. పలు కేసుల్లో పీడీ యాక్ట్‌లు కూడా ఉన్నాయి. వీరిని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రోత్సహిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

తల్లి, పిల్లల ఆచూకీ లభ్యం

చిన్నమండెం : కుటుంబ కలహాలతో నలుగురు పిల్లలతో ఓ తల్లి అదృశ్యమైన కేసును పోలీసులు చేధించారు. ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు. చిన్నమండెం మండలం బోనమల గ్రామం హరిజనవాడకు చెందిన శెట్టిపల్లె నాగరాజు కుమారుడు వరదరాజుకు లక్కిరెడ్డిపల్లె మండలానికి చెందిన అఖిల ఉరాఫ్ వాణితో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి భానుప్రియ (7), తరుణ్ (5), విష్ణువర్ధన్ (5) సంవత్సరాలు, కృష్ణవర్ధన్ (1) సంతానం.వరదరాజు కువైట్‌లో డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. కువైట్ నుంచి మూడు నెలల క్రితం ఇంటి తిరిగి వచ్చాక, ఫోన్‌లో ఎక్కువ సేపు మాట్లాడుతుండటంతో ఏప్రిల్ 30న అఖిలను ప్రశ్నించారు. మనస్థాపం చెందిన ఆమె మే 1వతేదీ ఉదయం తన పిల్లలను వెంటబెట్టుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఎంతసేపటికి రాకపోవడంతో ఆమె భర్త పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలెట్టిన పోలీసులు సెల్ సిగ్నల్ ఆధారంగా ఆమె ఆచూకీని కనుగొన్నారు. మదనపల్లెలోని తన పెద్దమ్మ ఇంట్లో ఉందని తెలుసుకుని ఆమెను తీసుకువచ్చారు. అనంతరం భార్యభర్తలిద్దరికీ పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.



దంపతులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

వ్యక్తికి తీవ్ర గాయాలు

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని రాయచోటి-వేంపల్లి రహదారి మార్గంలోని దర్గా వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రామాపురం మండలం గోపగుడిపల్లికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తికి తీవ్ర గాయా య్యాయి. క్షతగాత్రుడు రాయచోటి నుండి ద్విచక్ర వాహనంలో లక్కిరెడ్డిపల్లికి వస్తుండగా మార్గమ ఈజ్ఞిలోని దర్గా వద్ద రోడ్డు ప్రక్కన నిలిచి ఉన్న ఆటోను ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రుని స్థానికులు లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడప కోటిరెడ్డి సర్కిల్ : తిరుపతి జిల్లా వెంకటగిరిలోని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో 53 సీట్లకు, తమిళనాడు సేలంలో 12 సీట్లకు, కర్ణాటకలోని గడగ్‌లో 4 సీట్లకు మూడు సంవత్సరాల హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి జి.నాగరాజారావుఒ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన ఉండాలన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి దరఖాస్తులను పొందవచ్చని, జూన్ 1వ తేదీ వరకు స్వీకరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 93999 36872, 98661 69908, 90102 43054, 08625-295003 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

వైద్య విద్యపై అవగాహన



శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. సురేఖ

కడప అర్బన్ : కడప రిమ్స్ వైద్యకళాశాలలో వైద్య విద్యపై విస్తృతస్థాయిలో అవగాహన తరగతులను గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సురేఖ ప్రారంభించారు. సీఎంసీ వేలూరు వారి ఆధ్వర్యంలో బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్‌పై జరిగే ఈ కార్యక్రమంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.శారద, మైక్రోబయాలజీ హెచ్ఓడి డాక్టర్ బి. నాగశ్రీలత, కో-ఆర్డినేటర్ సి.వ రవికుమార్, ఎన్ఎంసీ అబ్జర్వర్, కుప్పం పీఈఎస్ అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ కె. సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

బుల్లెట్‌తో ఢీకొని.. ఆపై దాడి చేసి...

మదనపల్లె : వ్యక్తిగత పనులపై వెళ్తున్న వ్యక్తి కారును బుల్లెట్ వాహనంతో ఢీకొని.... ప్రశ్నించినందుకు ఆపై అనుచరులతో కలిసి దాడి చేసిన సంఘటన గురువారం పట్టణంలో జరిగింది. వాల్మీకిపురం పట్టణానికి చెందిన ఆసిఫ్ అలీ కుమారుడు మహమ్మద్ యాసిన్ (35), మదనపల్లె పట్టణంలోని ఈశ్వరమ్మ కాలనీలో చికెన్ పకోడీ దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. గురువారం వ్యక్తిగత పనులపై తన సొంత కారులో బికే పల్లెకు వెళ్తుండగా, మార్గమధ్యంలోని రాయల్ ఫర్నిచర్స్ వద్ద ఎదురుగా వచ్చిన బుల్లెట్ వాహనం కారును ఢీకొంది. ప్రమాదంలో కారు సైడ్ మిర్రర్ పగిలిపోవడంతో మహమ్మద్ యాసిన్ బుల్లెట్‌పై వచ్చిన వ్యక్తులను నిలదీసి ప్రశ్నించాడు. దీంతో వారు తమ అనుచరులను ఫోన్ చేసి పిలిపించి, దాదాపు పదిమందికి పైగా గుర్తు తెలియని వ్యక్తులు మహమ్మద్ యాసిన్‌పై విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డారు. స్థానికంగా ఉన్న కొందరు మహమ్మద్ యాసిన్ కు మద్దతుగా రావడంతో వారిపై సైతం దౌర్జన్యం చేసి దాడికి యత్నించారు. అనంతరం గాయపడిన మహమ్మద్ యాసీన్ ను స్థానికులు మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా దాడికి పాల్పడిన వ్యక్తులు నీరుగట్టువారిపల్లెకు చెందిన వారిగా భావిస్తున్నారు. ౹ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ యువరాజు తెలిపారు.

నిప్పుల కుంపటి..



ఉదయం 10 గంటలకే భగభగమంటున్న భానుడు

జిల్లాలో గతేడాది, ఈ ఏడాది నమోదైన ఉష్ణోగ్రత వివరాలు..

తేదీ	గతేడాది		ప్రస్తుత ఏడాది		
తేదీ	కనిష్టం	గరిష్ట	తేదీ	కనిష్టం	గరిష్టం
25.04.23	39.2	28.9	26.05.24	26.8	42.6
26.04.23	26.9	38.0	26.05.24	27.0	43.2
27.04.23	25.8	38.8	27.05.24	26.8	43.4
28.04.23	26.5	39.8	28.05.24	26.8	43.6
29.04.23	26.3	38.5	29.05.24	27.4	44.0
30.04.23	26.4	38.7	30.05.24	27.6	44.5
01.05.24	23.1	37.0	01.05.24	29.2	44.2
02.05.24	26.0	34.2	02.05.24	32.8	44.8

- 44.8 డిగ్రీలకు చేరుకున్న పగటి ఉష్ణోగ్రత
- గతేడాది కంటే పెరిగిన 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- ఆదే స్థాయిలో 32.8 డిగ్రీలకు చేరుకున్న రాత్రి ఉష్ణోగ్రతలు
- వడదెబ్బతో పిట్టలా రాలుతున్న జనాలు
- ఒకే రోజు వడదెబ్బతో జిల్లాలో ముగ్గురు మృతి
- జాగ్రత్తలు తప్పవంటున్న నిపుణులు



కడప అగ్రికల్చర్ : జిల్లాలో ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సూర్యుడు నిప్పులు కక్కుతున్నారు. దీంతో వృద్ధులు, పిల్లలు విలవిలలాడిపోతున్నారు. గత వారం రోజుల నుంచి జిల్లాలో 44 డిగ్రీలకు మించి ఎండలు కాస్తున్నాయి. 30వ తేదీ జిల్లాలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా 1వ తేదీ 44.2 డిగ్రీలు, 2వ తేదీ 44,8 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదైంది. అలాగే రాత్రి(కనిష్ట) ఉష్ణోగ్రతలు కూడా తారా స్థాయికి చేరుకున్నాయి. గతంలో కనివినీ ఎరుగని రీతిలో రాత్రి(కనిష్ట) ఉష్ణోగ్రత 32.8 డిగ్రీలకు చేరుకుంది. దీంతో రాత్రిళ్లు కూడా వేడి సెగలు కక్కుతున్నాయి. గత వారం రోజుల నుంచి పెరిగిన ఉష్ణోగ్రతలతో 1వ తేదీ జిల్లాలో ముగ్గురు వడదెబ్బతో మృతి చెందారు. ఇందులో 30 ఏళ్ల వయసు ఉన్న కుర్రాడు మృతి చెందాడు. దీనిని బట్టి చూస్తే జిల్లాలో ఎండలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమౌతోంది.

రోడ్లన్నీ నిర్మానుష్యం

జిల్లాలో ఎండల తీవ్రత గణనీయంగా పెరగడంతో మధ్యాహ్నానికంతా రోడ్లన్నీ జనాలు లేకనిర్మానుష్యంగా మారుతున్నాయి. పగటపూట పనుల మీద తిరిగే జనాలు, పొలాల్లోకి పనులపైన వేళ్లే రైతులు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. కొంతమంది ఎండ వేడికి తట్టుకోలేక గొడుగులను, మరికొంతమంది టోపీలను పెట్టుకుని ఎండతీవ్రత నుంచి తప్పించుకుంటూ తిరుగుతున్నారు. ఈ సీజన్‌లో గతేడాది 34.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఈ ఏడాది ప్రస్తుతం 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంటే గతేడాది కంటే 10 డిగ్రీల ఉష్ణోగ్రత అధికంగా ఉంది. దీంతో వృద్ధులు, పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వీటి ప్రభావాన్ని తగ్గించుకునేందుకు ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

నేడు జిల్లాలో వడగాల్పులు

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వడగాల్పులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. కావున జిల్లాలో ఎన్నికల ప్రచారాలు చేసే నేతలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎండలతోపాటు వడగాలులతో అప్రమత్తంగా ఉండాల్సి అవసరం ఎంతైనా ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

- బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా గొడుగు లేదా టోపీ వాడాలి
- తెలుపురంగు, పలచటి వస్త్రాలతోపాటు లూజుగా ఉన్న దుస్తులనే వేసుకోవాలి
- ఉదయం 11 గంటల నుంచి సాయంత్ర 4 గంటల మధ్య అసవరమైతే తప్ప ఆరుబయట తిరగకూడదు
- వీలైనని సార్లు నీరు తాగడం చేయాలి. అలాగే ఎండలో తిరిగే సమయంలో కొబ్బరినీరు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ఎక్కువగా తీసుకోవాలి. అలాగే నీటిలో నిమ్మరసం, కాస్తంత ఉప్పు కలిపిన ద్రావణాన్ని తీసుకుంటే మంచిది.
- ఎండలో బయటకు వెళ్లినప్పుడు తల తిరగడం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణం వైద్యులను సంప్రదించి తగిన సూచనలు, జాగ్రత్తలు తీసుకోవాలి.